ఆంధ్రమహిళ

ఏకైక మహిళాభ్యుదయ మాస పత్రిక

5

VOL : XVIII ANDHRA MAHILA MAY 1962 No. 5

ఆంధ్రమహిళ

వ్యవస్థాపకురాలు : దుర్గాబాయి దేశ్‌ముఖ్

సంపుటి 18 :: మే 1963 :: సంచిక 6

ఈ నెల, ఆంధ్రమహిళ మే 17 వ తేదీన ప్రచురించవలెనని తలచియుంటిమి. కాని, సభ రజతోత్సవం మే 27 న జరుగుచుండుట వల్ల పనులు ఎక్కువగుటచే ఈ జూన్ సంచికను 1 వ తేదీకే విడుదల చేస్తున్నాము.

రజతోత్సవ కార్యక్రమముల ముఖ్య సంచిక జూన్ 1 వ తేదీన ప్రచురించబడును. ఆ సంచిక ప్రముఖుల వ్యాసాలతో, రజతోత్సవ విశేషాలతో ప్రత్యేక సంచికగా మీకు వెలువడుతుంది. మంచి మంచి రచనలను పంపి ఆంధ్రమహిళను ఆదరించండి. రచనలన్నీ కార్యదర్శిని, ఆంధ్రమహిళాసభ, బర్కత్‌పుర, హైదరాబాదుకే పంపండి.

—ఆంధ్రమహిళాసభ.

నేనే !

శ్రీ చక్రపాణి నరసింహారావు

నేనెవరు ! నీవెవరు !
జగమంతటా నేన !

చిరుగాలిలో నేను
ప్రియురాలిలో నేను
ప్రణయమ్ములో నేను
ప్రళయమ్ములో నేను !

జగమంతటా నేను
జ్వలియిస్తు వుంటాను !

నెలరాజులో వెలుగు
వెన్నెలను నేను
దివినుండి భువిపైన
ప్రసరింపుతాను !

చండప్రచండ
మార్తాండుడను నేను
నిప్పులను చిమ్ముతూ
ప్రజ్వలిస్తాను !

పాపాత్మునిలో నేను
పుణ్యాత్మునిలో నేను
భిక్షగానిలో నేను
కుబేరునిలో నేను

ప్రతిప్రాణిలో నేను
ప్రతి మనసులో నేను
ప్రతిప్రాణిలో నున్న
పరమాత్ముడను నేను !

జగమంతటా నేను
జ్వలియిస్తు వుంటాను.

SILVER JUBILEE FUND

ANDHRA MAHILA SABHA

THE FOLLOWING DONATIONS ARE GRATEFULLY ACKNOWLEDGED

			Rs.	nP.
Smt.	Kasinadhuni Ramayamma	...	1,001	00
Rani	Vijayalakshmi Rao	...	1,000	00
Smt.	Kommareddy Neelakanteswaramma	...	500	00
Smt.	Clubwalla Jadhav	...	251	00
,,	Chavali Adilakshmi	...	151	00
,,	M. Ranganayaki	...	116	00
,,	B. Shantha Devi	...	109	00
,,	M. S. Subbalakshmi, Padmavathi (Rs. 101/- each.)		202	00
Smt.	Azizunnisa Begam, T. Krishnaveni, B. Santha Devi, N. Dharmambal, M. Kanthamma, Yalla Venkatanarayanamma, Nirmala C. Parik, Jayalakshmi Suthariya, H. K. Murthy, T. Susheela, K. Shyamala, Ch. Premalatha, Vanitha Ben Shah, R. Vasantha Devi, Bachu Andalamma, Mrs. K. Bhaskara Rao, Smt. Pankajam Kannan, Kalyanalakshmi, M. Thripurasundari, Padmasankar, Devalam Saraswathamma, T. Soundaram Ramachandran, Ameen Khaleeli, Chilakalapudi Gouri Mahalakshmi, Panuganti Venkubayamma, Kandregula Sitharamabayamma, P. Hemalatha Gopal, B. Bharghavi, C. Padmavathi, M. Janikamma, K. Krishna Bai, S. Ramayamma, S. Nageswaramma, Vanamali Rukmani, Leela Chaudappan, M. Santha Devi, Vidya Sreenivasan, Miss V. Syamala, Mrs. D. Rukmini Dutt, Potharaju Satyamma, T. S. Santha, Smt. K. Shathakeerthi, Rani of Bobbili, Parijatham Naidu, Sarojamma Reddi, S. Kamakshamma, A. Sarada Devi, N. Chandravathi, P. Venkubayamma, G. Sarojini Devi, K. Lakshmi Reddy, Raghuramaiah, Jammu Rukminiamma, Ramabai Rama Rao, Kanda Manikyamba, Late Pappu Kamakshamma, B. Timmabai, Rani Vijayalakshmi Rao, K. P. Pankajammal, A. Shyamala Devi, Akunuri Rajamani, B. Seshamma, (Rs. 100/- each)	...	6,100	00
M/s.	Parry & Co. Ltd.,	...	60	00
Shri	Bhagvandas, Smt. Lakshmidevi Mirchandani, B. Parvathamma, (Rs. 50/- each)	...	150	00
	Total C. F. Rs.		9,640	00

			Rs.	nP.
	Brought Forward	Rs.	9,640	00
Shri Kanthilal V. Mehta, Ku. Damayanthi, Smt. B. Krishnavenamma, M. Kameswari Devi, J. Jamunabai, G. Venkubayamma, Smt. K. Ranganayakamma, (Rs. 25/- each.)		...	175	00
Smt. Andalamma		...	20	00
Shri Harvinder Grewal		...	2	00
Student of Mahila Sabha Vidyalaya, A. M. S., Madras		...	2,741	00
	Total	Rs.	12,578	00

(Through Andhra Mahila Sabha, Hyderabad.)

			Rs.	nP.
Smt. C. Timmabai, Shri G. G. Aire, Saraswathamma Babuly Reddy, E. Sundaramma, Sherifunnisa Kasim, T. Manikyamba, T. Chandramathi Devi, Leela Gouri Baji, Y. Lalitha, Sri Sruthakirthi Naidu, K. Indirabai, C. A. Parvatha Vardhani, Dr. Lakshminarasamma, K. Sakuntala, D. Mahalakshmi, Y. Kalpakam, S. Sarada. (Rs. 100/- each.)		...	1,700	00
Shri A. G. Krishna, Smt. Muttangi Savithri, Smt. A. Jayaprada Devi, (Rs. 50/- each.)		...	150	00
Shri S. Ethiramanujiah, V. Ranganadham, (Rs. 25/-each)		...	50	00
" B. Rukmaji Varma, K. Lingadhar, Smt. Sherifunnisa Kasim, (Rs. 20/- each.)		...	60	00
Shri M. Raghavulu, Ch. Anantha Rao, M. V. Narayana Murthy, G. Srinivasa Rao, B. Maitra, T. Prasada Rao, Smt. E. Rajalakshmi, (Rs. 10/ each.)		...	70	00
Mahila Mandali, Kondivaram		...	5	00
Smt. R. Sakuntala, Satyavathy, (Re. 1/- each)		...	2	00
Regional Handicrafts Training Institute Trainees, H. S. C. Students.		...	145	00
	Total	Rs.	2,182	00
	Grand Total	Rs.	14,760	00

If you have not yet sent your contribution, may we request you kindly to send your cheque or money order immediately?

We might be incurring an expenditure of Rs. 25,000/- on account of Silver Jubilee. The members and sympathisers of Andhra Mahila Sabha and the readers of Andhra Mahila, we trust, would kindly respond to the appeal of Srimathi Durgabai Deshmukh, our Founder Secretary and help to make the Silver Jubilee Celebrations the great success the Sabha richly deserves.

Secretaries,
A. M. S.
Mylapore, Madras.
28-4-'62

Ch. Satyanarayana,
Treasurer.

మారే మనిషి

శ్రీ ఎస్. వి. సత్యనారాయణమూర్తి

పాత్రలు:

రంగన్న...రఘుపతి...,సీత...రాజయ్య....తిరపతి
పాప....కాంత ... యినస్పెక్టర్ ....కానిస్టేబిల్—

(ఒకటవ రంగం)

(ఒకగది. మధ్యతరగతి సంసారాన్ని సూచిస్తూ వుంటుంది. కుడివంక వీధిద్వారం. ఎడమవంక ఇంట్లోనికి ద్వారం. గదిమధ్యగ పరచబడినచాప. రెండు, మూడు పత్రికలు చాపమీదున్నాయి. చిన్నబల్లదీపం. గోడకి రెండుకాలెండర్లు. సమయం రాత్రి ఎనిమిదిగంటలు. తెరతీసిన కొద్ది క్షణాలకి రంగన్న వీధిద్వారంలోంచి హుషారుగావస్తాడు. చేతిలో చిన్నపేకెట్టు.)

రంగన్న: సీతా!... సీతా!...

సీత: ఆఁ! వస్తున్నా! ఒక్కక్షణం.... (ఎడమ ద్వారంలోనుండి వస్తుంది) ఇవాళేదో విశేషం వున్నట్టుంది?

రం: (చాపమీద చతికిలబడి) మరి అదేమిటో చెప్పుకో చూద్దాం.

సీ: పోదురూ. అంతగుట్టయితే మీరేదాచుకోనండి, నేనువెళ్తున్నా.

రం: ఆగు. తొందరపడతావేం. చెప్తే తీరిగ్గా వింటావా?

సీ: తీరిగ్గాకాదు. తొందరగా చెప్పండి. నాకవతల పనుంది.

రం: (పేకెట్లోంచి నెక్లెస్ తీసి) ఇదిగో. చూడు.

సీ: (అందుకుంటూ) అరె! నెక్లెస్! ఎక్కడిదండీ యిది?

రం: ఎక్కడిదైతేనేం. నగలషాపులో కొన్నదనుకో. నీకోసంతెచ్చా. బాగుందా?

సీ: ఎవరిదో తెచ్చి నాతో పరాచికాలాడుతున్నారు. లేకపోతే మనకి నెక్లెసా?

రం: నువ్వొట్టి అమాయకురాలవు సీతా! ఇది నకిలీ నెక్లెస్. రోల్డుగోల్డుతోనూ, యిమిటేషన్ రాళ్లతోనూ తయారైనది. ఇన్నాళ్లూ వెనకేసిన వంద తోనూ నీకు నెక్లెస్, పాపకిగౌనూ తీసుకువచ్చాను... అన్నట్టుపాపేది?

సీ: మీకోసం చూసి, చూసి యిప్పుడే పడుకుంది.

రం: పిచ్చిపిల్ల. రోజూవాళకే గొడవ గౌను, గౌనంటూ. తీరా తెచ్చేసరికి నిద్రపోతూంది.

సీ: అయితే పాపనిలేపనా?

రం: వద్దులే పడుకోనీ.

సీ: మీరువెళ్లి కాళ్లు కడుక్కోనిరండి. భోజనం పెడ్తాను.

(రంగన్న లేస్తుండగా తెరవాలుతుంది.)

(రెండవ రంగం)

(రఘుపతి యింట్లోగది. టేబిలూ, రెండుకుర్చీలు. టేబిల్ కొద్దిపైగా నిలువుటద్దం. టేబిల్మీద ఫైల్సూ, పుస్తకాలూ. రఘుపతి అద్దానికెదురుగా కుర్చీలోకూర్చొని పుస్తకం తిరగవేస్తూవుంటాడు. రాజయ్యవస్తాడు.)

రఘుపతి: ఏంరాజయ్యా! రంగన్నను తీసుకు వచ్చావా?

రాజయ్య: సిత్తం బాబయ్యా. బయటను నిలోపెట్టిన.

రఘు: సరే. రంగన్నను లోనికిపంపి, నువ్వుబయటను కూర్చో.

రాజ: సిత్తం. (బయటకు నిష్క్రమిస్తాడు.)

రం: (వస్తూ) పిలిపించారట?

రఘు: ఆ. ఆ. కూర్చో.... చూడురంగన్నా! మీ రిచ్చిన సమ్మెనోటీసునుగురించి యేం నిర్ణయించారు?

రం: కొత్తేముందిసార్! ప్రతి మూడునెలలకి బోనస్ యిప్పించమనీ, తలకు మూడురూపాయల వంతున జీతం హెచ్చించమనీ మేముకోరుతున్నాము.

రఘు: ఆసంగతి తరవాత చూద్దాం. సమ్మెకు నాయకుడవు నీవేనా?

రం: (అయిష్టతగా) అవుననుకోండి.

రఘు: నీవెలాచెప్తే అలానడుస్తారు కదూ వారు?

రం: (అవమానంతో) కానివ్వు.

రఘు: (కుర్చీలోంచి లేచి) రంగన్నా! నీకోసం చెబుతున్నాను. విను. ఈసమ్మెను ప్రస్తుతానికి ఆపు చేయించు. దీనివల్ల నీవు రాబోయేదేముందిగనక, తలకి యాభైయన్నర జీతం పెంచటానికి, ఆరునెలల కొకమారు బోనస్ తీసుకోవటానికి కారకుడవౌతావు. నీవు నచ్చచెప్పితే కార్మికులూ తప్పక అంగీకరిస్తారు. అందుకు నీకు తగిన ప్రతిఫలంకూడా ముట్టచెప్తాను. సమ్మె ఉపసంహరించుకోన్నట్లూ, కొనసాగనులని కాడు అంగీకరించినట్లూ తెలిసిన వెంటనే నీకు మూడువందల రూపాయలు ముట్టచెప్తాను. నీకు ప్రమోషనిచ్చి నెలకు వందరూపాయల జీతం పెంచుతాను. ఏమంటావ్?

రం: నేనాశించినట్లల్లా ఆడడానికి వాళ్ళు తోలు బొమ్మలు కాదుసార్! నాలొక్కడి స్వార్థంకోసం ఫ్యాక్టరీలో పనిచేసే ఎనభైమందికళ్ళలో దుమ్ము కొట్టలేను. నమ్మినవారిని మోసగించడం నాతరం కాదు. సార్! వారికి ఐదుసంవత్సరాలుగా నాటికే జీతాలు యిస్తున్నారు. వేలమీదలాభాలు తీస్తున్నారు. మేమిప్పుడు కోరినవి అతిస్వల్పమైన కోరికలు. వాటిని అంగీకరించడం మీధర్మం.

రఘు: సరే. వెళ్ళు. నీమంచి కోసం చెబితే నీకు చేదయింది.

రం: నేను చెప్పిన హితవూ మీకు చేదుగానే తోచి వుండవచ్చు. ఔషధంచేదుగానే వుండవచ్చు. కానీ అదిచ్చేఫలితం మాత్రంమంచిదే. జాగ్రత్తగా ఆలోచిస్తే మీకే అర్థమవుతుంది.

రఘు: సలహాకోసం నిన్నుపిలిపించలేదు. ఇక వెళ్ళవచ్చు.

రం: ఒక్కమనవి ....

రఘు: మనవులు వినేందుకు నాకుతీరికలేదు. వెళ్ళు

రం: అంతకోపమైతే ఎలాగండీ?

రఘు: రంగన్నా (కాయితం నిర్లక్ష్యంగా మీదకువిసిరి) యిదిచూపించి ఫ్యాక్టరీలో నీకురావలసిన డబ్బు తీసుకో. రేపటినుండి నీవు పనిలోనికి రానవసరం లేదు.

రం: సార్! ఏమిటిది?

రఘు: ఉద్యోగంనుంచి డిస్మిస్.

రం: ఎందుకని?

రఘు: కారణాలు తరవాత నోటీసులో వ్రాసి పంపుతాం. తమరు దయచేసి వెళ్ళండి.

రం: హుఁ, న్యాయానికి కూడా ఒకరోజుంటుంది కాండి, మిమ్మల్ని ప్రతిమలోని రాతికి వస్తానని మాత్రం అనుకోకండి. ఈపనికాకపోతే మరొకటి. వస్తాను, శెలవ్. (కాయితం తీసుకొని చరచర వెళ్ళిపోతాడు.)

రఘు: ఇదికాకపోతే మరొకటా, చూస్తాను. ఏపని సంపాదిస్తావో?

(తెరవాలుతుంది)

(మూడవ రంగం)

(రంగన్న యిల్లు. సమయం మధ్యాహ్నం రెండు గంటలు)

కాక: (వస్తూ) రంగన్నా! రంగన్నా!

రం: (లోపలనుండివచ్చి) ఏం కాకా! ఇంతతొందరగా వచ్చావే?

కా: మనసమ్మె ఫలించిందిరంగా! ప్రతిమూడు నెలలకీ బోనస్, నెలకు మూడురూపాయలు అధికంగా జీతం యివ్వడానికి ఒప్పందమయింది. ఇదంతా నీచలవే కాదూ.

రం: నాదేముంది కాకా! అంతా దేవుడిదయా, మీ అందరికృషిని.

కా: కానిరంగన్నా! నీవిలా పూరకుంటే లాభం లేదు. ఇకాక నిన్నూడదీసారు. రేపు మరొకడికి యిలాగే ఉద్వాసన చెప్తాడు యజమాని.

రం: నాకొక్కడిగురించి యెందుకొచ్చిన గొడవలే కాకా!

కా: రంగా! నీవు వూ! అన్నావంటే ఎనభైమంది నడుంకట్టి ముందుకు దుముకుతారు. పద. అన్యాయంగా నిన్ను పనిలోనుంచి తీసేస్తె మేమందరం చూస్తూ వూరుకుంటామా?

రం: వద్దు కాకా! ఇదికాకపోతే నేను మరొక పని చూసుకోనగలను. దీనికోసం మీ అందరిని అవస్థ పెట్టడం దేనికి?

కా: సరే! నువ్వెంత చెప్తేమాత్రం వినే ఘటానివి గనకనా. ఏదో నాచాదస్తంకొద్దీ చెప్తామగానీ.

రం: క్షమించు కాకా! ఆపనిలో చేరడం నాకిష్టం లేదు.

(తెరవాలుతుంది)

(నాలుగవ రంగం)

(రంగన్న యిల్లు. పాప చాపమీద పడుకొనివుంటుంది. పక్కనే సీత కూర్చొనుంటుంది)

(రంగన్న నిస్పృహగా వస్తాడు)

సీ: ఏమండీ! ఇవాళైనా ....?

రం: ఏరోజుకారోజే. దినదినగండం. ఇవాళ కొత్తేముంది?

సీ: అయితే యివాళకూడా పస్తేనా? అధమం పాపకైనా గడవాలికదా?

రం: నిన్నంతా కష్టపడి కార్ఖానాలో పనిచేస్తే వచ్చింది రూపాయన్నర. అందులో పన్నెండణాలు అప్పుకింద జమకట్టుకున్నాడు మరవాడీవాడు. మిగిలినదిపెట్టి అవసరమైన సరకులు తెచ్చాను.

సీ: పోనిలెండి, యివాళ్టికి గడచిపోతుంది.

పాప: (నీరసంగా) నాన్నా! నాకు రైలుబండి తెచ్చిపెట్టమంటే తెచ్చావుకాదేం?

రం: మరచిపోయానమ్మా! రేపుతప్పకుండా తెచ్చిపెడతాగా.

పా: పోనాన్నా! నువ్వు రోజూ రేపే అంటున్నావు.

రం: నిజంగా రేపు తెచ్చిపెడతాగా.

పా: ఊఁ! (ప్రక్కకి తిరిగి పడుకుంటుంది.)

రం: సీతా! పాప అదోలావుందేం?

సీ: మరచాను. పాపకి రాత్రినుంచీ జ్వరంగావుంది.

రం: ఆ! (పాపమీద చేయి వేసిచూసి) కాలిపోతూంది ఒళ్లు. రాత్రేచెప్పలేదేం?

సీ: తెల్లవారేటప్పటికి తగ్గిపోతుంది కదా అని ఊరుకున్నాను. తీరాయిప్పుడు యెక్కువయి పోయింది.

రం: ఆస్పత్రికి తీసుకువెళ్లలేదా?

సీ: ఈస్థితిలో యెలా తీసుకుపోనూ. ఇంటికి చాలా దూరం ఆస్పత్రి. ఎవరైనా డాక్టర్ని తీసుకొస్తారా?

రం: ప్రయత్నిస్తాను. (నిష్క్రమిస్తాడు)

(తెరవాలుతుంది)

(అయిదవ రంగం)

(అంతా ముందరిలాగే వుంటుంది. రంగన్న తిరిగి విషాదంగా ప్రవేశిస్తాడు)

సీ: ఏమండి! డాక్టర్ ఏరీ?

రం: పాతికరూపాయలఫీజూ, మందులఖర్చూ చెల్లిస్తేనే గాని డాక్టర్ రానన్నారు. ఉన్నదంతా గత మూడురోజులకే సరిపోయింది. పైగా పదిహేను బాకీ.

సీ: పోనీ ఎవరినైనా అడుగలేకపోయారా?

రం: తెలిసినవారినీ, తెలియనివారినీ అందరినీ అడిగి వేడుకున్నాను.

పా: (కలవరిస్తుంది) నాన్నా! నాకు రైలుబండి తేవూ?

రం: పాపా! పాపా! ఏమిటమ్మా కలవరిస్తున్నావు?

పా: అమ్మా! అమ్మా! చూడమ్మా, నాన్నెంత పెద్ద రైలుబండి తెచ్చాడో. అంచక్కగుంది. దాన్నే నేనెక్కిపోతానమ్మా.

రం: (ముఖం చేతుల్లో కప్పుకొని కూలబడతాడు)

సీ: ఏమండీ! నేను యిరుగుపొరుగు వాళ్లదగ్గర ప్రయత్నించివస్తాను. పాపని చూస్తూండండి. [నిష్క్రమిస్తుంది]

[తిరపతి ప్రవేశిస్తాడు]

తిరపతి: ఏం భాయ్! ఎప్పుడూలేంది యీయాళ యింట్లో వైరాయించావ్. ఇవాల కార్ఖానానికి సెలవా? అరెరే! ఏంటి? అట్ల నాగమ్మలా ఏడుస్తుండావ్. ఛా. ఛా. తిరపతుండగా నీకే యిచార మెందుకు సప్పా. దాన్నిగదరగిరి. సిటికెలో నీబాధ వదలగొడతా. సెప్పుమా. నీగోడేటి?

రం: మామూలు బాధే తిరపతి! డబ్బుకోసం వేధ.

తిర: ఓసోస్. దాన్నిగదరగిరి. పైసాకోసం పేనాలు పోయినట్టు బెంగెట్టుకుంటావేం భాయీ!

రం: పోయేది నాప్రాణమైతే బాధలేకపోను తిరపతీ. కానీ నాప్రాణానికి ప్రాణమైన పాపకి ప్రమాదంగావుంది. మందు వేయించడానికి కూడా డబ్బులేకపోయింది.

తిర: అకాడకి నేనెప్పుడో సెప్పినా భాయీ! దాన్ని గదరగిరి, నీతి—న్యాయం గంటే కత జరుగద్దా? నాను సెప్పినట్టు నువ్వినుకో. వొందలకొందలు నీచేతిలో కురిపిత్తా.

రం: ఇప్పుడు నువ్వు నిప్పులో ఉరకమన్నా ఉరుకుతా తిరపతీ.

ర: ఏహె, నిన్ను నిప్పుల్లో దూకమనే అడిగాడు? నా ప్రతాపమేమిటో నీకెరికేగా?

రం: దేవుడు క్షమించడమేనా?

తిర: ఆ. అదిగద్దే. మూడునెల్లు నా కథ నేర్పుతుంటివా, అవునన నీవేసిన పందెమ్ముటూ తుపాకి గుండులా పోతాను. ఆ మూడునెల్లు నీకొచ్చిన ఉద్యోగం చేసిన. అప్పైన నీవు నాకాగత్తుడివి. సై అంటివా? బుద్ధిలో మాటతప్పితే మంచోన్ని కాదు.

రం: దేవుడు క్షమించమంటావా నన్ను. వద్దు, తిరపతి, వద్దు. నీకూ, నీనపోయానికి ఒకనమస్కారం.

తిర: ఆలోసించే మాటాడుతున్నావా బాబాయ్!

రం: ఆ.

తిర: దాన్నిగదరిగిరి. ఏటాలో సింపొద్దు బాయూ! నాన్నా, బ్రతుకుల్లోవున్న దానిసంగతాలోసించావా? వడరానిపోట్లదే పిల్లాం సంగతాలోసించావా? పూటతిని, పూట పస్తుడుకొనే నీసంగతాలోసించుకున్నావా? ఏమో, ఏటాలోసించావూ అంటి?

రం: తిరపతి!

తిర: తిరపతి మాటచెప్పితే మాటగుంటయితే బాయూ!

రం: [ఒక్క క్షణం పాప వంక నిదానించిచూసి నిలబడతాడు] తిరపతి! పద. నాపై జాలిపడని యీ లోకంమీద నాకెందుకు దయ.

తిర: అద్దదీకూట. దాన్నిగదరిగిరి. నీకేటి. సీత, కూడుద్దా? వైనా యిస్తాదా? పదు.

(సీత తలవంచుకొని వస్తుంది)

రం: సీతా! వీలైనంత తొందరలో వస్తా. పాపని జాగ్రత్తగా కనిపెట్టుండు.

(రంగన్న, తిరపతి నిష్క్రమిస్తారు)

(తెరవాలుతుంది)

ఆరవ రంగం

[రంగన్నయిల్లు. మసక వెలుతురు. చాపపై పాప లేదు. సీత తల చేతుల్లో పెట్టుకొని కూర్చుంది. తాత దిగాలుగా వీధి గుమ్మాన్ని ఆనుకొని నిలబడ్డాడు. రంగన్నవస్తాడు]

రం: సీతా! సీతా! డాక్టర్ని తీసుకొనివచ్చాను. పాప

సీ: [గద్గదంగా] పాప ....

రం: ఊ! పాప ....? ఏమైందిపాపకి? ఏది, యింట్లో కనిపించదేం. తాతా! నీవైనా చెప్పు. ఏమైందిపాప?

తా: ఏమవుతుంది బాబూ! వచ్చిన వాళ్లందరూ ఎక్కడికెళ్లారో అక్కడికి వెళ్లిపోయింది. ఊపిరాన్ని విడిచిపోయింది. నిన్నరాత్రి ఎనిమిదిగంటలదాకా నీకోసం చూసి చివరికి నేనే మట్టిచేసికచ్చాను. నీవేమో యిప్పుడువచ్చావు.

రం: [ఆవేదనగా] పాపా!.... నా పాప .... నన్ను విడిచి పోయిందా?

తా: కాస్త తమాయించుకో బాబూ! నీవిలా చేస్తే సీత మరింత క్రుంగిపోతుంది.

రం: నా పాప స్వార్థపరుల ఖడ్గానికి బలైపోయింది. తాతా, అందుకు పగ తీర్చుకుంటాను.

తా: బాబూ!

[తెరవాలుతుంది]

(ఏడవ రంగం)

[రంగన్న యిల్లు]

రం: సీతా! సీతా!

సీ: వస్తున్నా. [లోపలినుంచి వస్తుంది]

రం: [నెక్లేసు చూపుతూ] చూడు సీతా! బాగుందా యీ నెక్లేస్.

సీ: ఒక నెక్లేస్ కుంతనేపుందిగా. మళ్లీ యిదెందుకు?

రం: నువ్వప్పటికి మారలేదు సీతా! అది నకిలీ నెక్లేస్. ఇది నిజమైన నెక్లేస్.

సీ: నేను మారలేదు. నిజమే. కాని మీరు చాలా మారిపోయారు. నిజం చెప్పండి. మీకెలా వచ్చింది నెక్లేస్.

రం: ఎలావస్తుందేమిటి? సంపాదించాను.

సీ: దొంగతనం చేసా?

రం: సీతా!

సీ: ఆ తిరపతి తరుచుగా యిక్కడకు రావడం చూసి నేను అనుమానించింది నిజమే నన్నమాట. లేకపోతే ఆ వెధవ దొంగతో మీకు స్నేహమేమిటి?

రం: సీతా! మితి మీరుతున్నావు. తిరపతి వెధవ దొంగైతే మాత్రం నాతో పరిచయం కలిగివుండకూడదా

సీ : పరిచయంతో ఆగితే ఫరవాలేదు. కానీ మీరిద్దరూ అన్యాయార్జితాన్ని పంచుకోవడంలో భాగస్వాములయ్యారు.

రంగన్న : సీతా! ఏది అన్యాయం? ఎవరిది అన్యాయం? నా పొలాన్ని నాకు కాకుండా చేసిన దుర్మార్గులది న్యాయమా? నాకు పని అన్నది దొరకుండాచేసిన స్వార్థపరులది న్యాయమా? చెప్పు. ఎవరిది న్యాయం?

సీత : ఎవరో ఏదో అన్యాయం చేశారని మీరందరినీ వంచించబోవడం మాత్రం పూర్తిగా అన్యాయమే. నాకీక్లాస్ వద్దు. దానికన్నా నాకు నకిలీదే యెక్కువ తృప్తినిస్తుంది.

రం : అబ్బబ్బ! ఇంటి దగ్గరకూడా క్షణం శాంతిలేదు. సరే. వెళ్తాను. తరువాత నీయిష్టం వచ్చినట్లు చేసుకో (చరచర నిష్క్రమిస్తాడు)

(తెరపాటుతుంది)

(ఎనిమిదవ రంగం)

(రంగన్న యిల్లు. సమయం రాత్రి)

సీ : ఏం తాతా! అయనెక్కడా కనిపించలేదా?

తాత : కనిపించలేదమ్మా. కానీ కల్లుపాకలో పక్కా తాగుతోత్తె తూగుతున్నాడు. పలకరిస్తే కసిరి కొట్టి తరవొచ్చాడు.

సీ : తాతా! నిజంగానా?

తా : అవునమ్మా. రంగడు తిరవలి సావాసంతో తాగుడు మరిగాడు. ఎలాటి మనిషి యెలా గయ్యాడు. అంతో, యింతో చదువూ, సంస్కారం వున్నవాడు కూడాను. నీవైనా చెప్పి దారిలో పెట్టమ్మా. లేకపోతే పూర్తిగా చెడిపోతాడు. తరువాత విచారించి లాభంలేదు.

సీ : చెబుదామంటే వినిపించుకుంటేనా తాతా! పూర్తిగా యింటిపట్టున వుండడమే లేదు.

తా : దేనికైనా సమయం రావాలమ్మా. వచ్చినపుడు తనే మారతాడు.

సీ : ఆధైర్యంమీదే నేనూ బ్రతుకుతున్నాను తాతా!

తా : యింక నేను వస్తానమ్మా. (నిష్క్రమిస్తాడు)

(రంగన్న తూలుతూ వస్తాడు)

రం : (పాపమీద కూలబడి) సీ... సీ... సీతా! కోపమా? (పాడుతాడు) కోపమా? భామా! నాపై నీకేల యీ అలకా? ... మాట్లాడవ్, పోన్లే, నేను తాగబోతుని. నివో? తాగుబోతుకియిల్లాలివి. అవునా! (పొకాత్తుగా లేచి నిలబడి) ఏమేయ్! పటోక్... పటోక్. పాప పారిపోతూంది. పాపా! పా... పా... సీతా! చూడు. పాప వస్తూంది. స్వర్గంనుంచి దిగి వస్తూంది. అహ్హాహ్హా (పగలబడి నవ్వుతాడు) స్వర్గం! అన్నట్టు మర్చిపోయా. పాపని పంపేశాం కదూ స్వర్గానికి నిచ్చెనేసి. సీతా! స్వర్గం యెక్కడోలేదు. ఇక్కడే .... కల్లుకుంతలో ... నాటాలంటే ఒక్కచుక్క రుచిచూడు. విచారాన్ని మరిచిపోతావ్ ఏం? ... వద్దూ? అవుల్లే. మీరు పుణ్యాత్ములు ... మేము పాపాత్ములం.

సీ : ఏమండీ. ఏమిటీ మాటలు? నాకు భయమేస్తూంది.

రం : నీకు భయమేస్తూందా? పాపం, ప్చ్ పళ్లీ. నేనిక మాట్లాడనుగా. పడుకుంటాను గప్ చుప్ గా. గప్ చుప్. చుప్ గప్ గప్ చుప్. (పాపమీద పడుకుంటాడు.)

(తెరపాటుతుంది)

(తొమ్మిదవ రంగం)

(రఘుపతి యింటి గది. సమయం రాత్రి. రఘుపతి కుర్చీలో కూర్చొని పేపరు చూసుకుంటూ వుంటాడు. రంగన్న కత్తిపుచ్చుకొని మెల్లగా రఘుపతి వెనుకకి వచ్చి నిలబడతాడు, అద్దంలో రంగన్న ప్రతిబింబం చూసి రఘుపతి వెనక్కి తిరుగుతాడు.)

రఘు : రంగన్నా! నీవా? యీ అర్ధరాత్రి వేళ?

రం : అవును. నా కసి తీర్చుకోవడానికి యిదే తగిన సమయం. దుష్టుడా! నా పాప చావుకి మూలకారణం నీవు. నాకెక్కడా పచ్చిమంచినీళ్లు పుట్టకుండా చేశావు. నా ఆశలు అన్నింటినీ సమూలంగా రూపుమాపావు. నా జీవితంలో ఆరనిచిచ్చు రగిలించావు. అందుకు తగినశిక్ష నీవనుభవించితీరాలి.

రఘు : (కుర్చీ వెనక్కి తోసి నిలబడి) అంటే

రం : నీకు దేవుడనేవాడుంటే అంతిమప్రార్థనచేసుకో. నీకున్న ఆయువిక అయిదునిమిషాలే.

రఘు : (రంగన్న కాళ్ల మీదపడి) రంగన్నా! రంగన్నా! నా మీద దయచూపు. ఈ ఒక్కమారూ క్షమించు. ఇకపైన యేలాటి అన్యాయమూ చేయబోను.

రం: హు! దయ! అదే నామీద నీకొకప్పుడు వుండి వుంటే ఒక అమాయకజీవి బలయ్యేదా? నీలాటి వారు చీడపురుగులు. పరిహారేయటం మంచిదే.

రఘు: రంగన్నా!

రం: ఇక సిద్ధపడు. నాకు మాటలతో కాలాన్ని వృథాపుచ్చటం యిష్టంలేదు. కానుకో.

రఘు: (బిగ్గరగా అరుస్తాడు) రక్షించండి. రక్షించండి.

రం: అరువు. నోరుపగిలేటట్టు అరువు. అన్ని తలుపులు దిట్టంగా వేసివచ్చాను. నిన్ను రక్షించడానికి యమదూతలు తప్ప మరెవరూ రారు. (కత్తి పైకెత్తుతాడు)

తా: (హఠాత్తుగా ప్రవేశిస్తూ) రంగన్నా! ఆగు. చిన్నప్పట్నుంచి నువ్వెన్ని నేరాలు చేసినా క్షమిస్తూ వస్తున్నాను. చివరకు హంతకుడివి అవుతున్నావు. ఇక సహించను.

రం: తాతా! నీవిలా వచ్చావేమిటి! నువ్వు నన్ను ఆపకు. అడ్డులే.

తా: నన్ను బలవంతం చేసేవా రంగా! కాని, నీలాటి వాడిని పెంచి, పోషించిన పాపానికి నీ చేతులతోనే అంతమెయ్యి.

రం: తాతా! అడ్డులే.

తా: [illegible] తొలగించుడే.

రం: తప్పుకో తాతా! (కత్తిని విసురుతాడు. తాత మధ్య అడ్డుపడి కత్తి దెబ్బ తింటాడు. ఒరిగి పడబోతుండగా రంగన్న పట్టుకుంటాడు)

రం: (ఆవేదనగా) తాతా! నువ్వెందుకు మధ్య అడ్డు పడ్డావు. దుష్టుడికని ఉద్దేశించిన దెబ్బ నీకు తగిలింది.

తా: రంగా! పరవాలేదు. నాకు మానసికంగా తగిలిన దెబ్బకంటే యిదేమంత పెద్ద దెబ్బకాదు. బాబూ! నీవు పసితనంలో దిక్కులేని వాడవై వుండగా తీసుకొని వచ్చి పెంచాను. చిన్ననాటినుండీ నాచేతుల మీదుగా పెరిగిన నీవు చివరికింత దుర్మార్గుడి వవుతావని కలలోకూడా అనుకోలేదు. రంగా! ఆలోచించు. నీపాప చనిపోయిందన్న కసికొద్దీ ఆయనను చంపబోయావు. ఆయన చనిపోతే ఆయన పిల్లల గతేం కావాలి? ఆయన చేసిన తప్పునే నీవు చేయబోతున్నావు. ఆయనని చంపినంత మాత్రాన నీపాప నీకు తిరిగిరాదు. పైగా నీపైన హత్యానేరం పడుతుంది. మిగిలిన నీ భార్య జీవితం కూడా నాశనమవుతుంది.

రం: తాతా! ఆవేశంలో యేమో చేయబోయాను. నీవువచ్చి నాకళ్ళు తెరిపించావు. ఇకపైన మంచిగా మసులుకుంటాను. నామాటనమ్ము తాతా!

తా: నీవు ఆమాటమీదే నిలబడితే నాకంతకంటే కావలసినదేముంది రంగా!

రఘు: (రంగన్న చేతులు పుచ్చుకొని) రంగన్నా నీవు నన్ను మన్నించాలి. అప్పటికో కోపంతో! నీకు అన్యాయం చేసినమాట వాస్తవమే ఇకపైన నీవు మాఇంట్లో పనులన్నీ చూస్తుండు.

రం: సార్!

రఘు: నామాట కాదనకు రంగన్నా!

రం: సరే సార్!

(తెర పడుతుంది)

(పదవ రంగం)

(రంగన్న యిల్లు. రంగన్న పుస్తకం చదువుతుంటాడు.)

తిరపతి: (వస్తూ) ఏంభాయ్! యింకా యిక్కడనే వుంటావ్. పద. పోదాం.

రం: ఎక్కడికి.

తిర: ఈరోజేదో కొత్తయినట్లు మాట్లాడుతున్నావే. ఏంటకత! కాసింత సుక్కేసి, మూడాట్లాడాలి. పద్దరా.

రం: క్షమించు తిరుపతి. ఇకపైన ఎక్కడికి రాదల్చుకోలేదు.

తిర: ఏమి. ఏంది? నువ్వు మొదటికే వస్తున్నావే ఎవహారం. దాన్నిగదరిగిరి, యివన్నీ మానుకుంటే కట్టమంతా దండగైనాదే. నీవరిమాటలేంటి?

రం: ఆ.

తిర: గట్లయితే యికపైని రావుగందా?

రం: ఉహుఁ!

తిర: బాహో! ఇంత సిరికిసన్యాసివి మొదలెందుకు నాతో చేరాలంటా. భాయ్! తిరపతి కోపం రానంతసేపే మంచోడు. కోపమొచ్చినా దంటే పాంపగ పడతాడనుకో. నాడబ్బుని నీయిష్టమొచ్చినట్టు ఖరచు పెట్టి, గిప్పుడు కాదంటే యెట్ల కుదుర్తది?

రం : కొద్దిరోజులు ఆగితే నీడబ్బు నీకు యిచ్చేస్తాను తిరపతి.

తిర : [illegible]. డబ్బు వడ్డీ కావాలోయ్. మాట మీద నిలబడు కాయ్! మాపటికి మళ్ళీ కనిపిస్తా. నామాటను గోర్వాలేదో మంచిది. తప్పిందో తిరపతి పస ఏమిటో చూస్తువుగాని.

(మీసం మెలేస్తూ నిష్క్రమిస్తాడు)

సీ : (వస్తూ) ఎవరది. తిరపతేనా?

రం : అవును.

సీ : ఏమిటో బెదిరిస్తున్నట్టున్నాడు. కాస్త జాగ్రత్తగా వుండండి.

రం : మరేం ఫరవాలేదు సీతా!

(తెర వాలుతుంది)

(పదకొండవ రంగం)

[రఘుపతి యింటిగది. సమయం సాయంత్రం. తిరపతి కుడివంక నిలబడుంటాడు. రాజయ్య [illegible] పట్టుకుని కంగారుగా వస్తాడు.]

తిర : ఏం రాజయ్యా! తీసుకొచ్చినావా?

రాజ : ఆ. ఇదిగో నగలపెట్టె. (చిన్న ఎర్రని పెట్టె అందిస్తాడు)

(తాత ఎడమపక్కనుంచి వచ్చి దూరంగా నిలబడి చూస్తూ వుంటాడు. ఆమూలకాస్త చీకటిగా వుండడం వలన స్పష్టంగా కనిపించడు. తాత రాకని యెవడూ గమనించరు.)

తిర : రెండొందలు యిందాకనే యిచ్చినాను కదా. నగలమ్మి మిగతా సొమ్ము మరోసారిస్తా. మీ అయ్యగారితో యేటి సెప్పాలో జ్ఞాపకముంది కదా?

రాజ : ఆ. కాని జాగ్రత్త [illegible]. ఏమైనా నా పేరు బయటకు రాకూడదు.

తిర : అట్లనేలే.

రఘు : [లోపల] రాజయ్యా! రాజయ్యా!

రాజ : అదిగో. అయ్యగారు పిలుస్తున్నారు. నీవెళ్ళిపో. (తిరపతి తొందరగా ఎడమవైపు నిష్క్రమిస్తాడు. అతని వెంటే తాత వెళ్తాడు. కుడివైపు చూస్తున్న రాజయ్య యిదేమి గమనించడు. రఘుపతి కంగారుగా వస్తాడు.)

రఘు : రాజయ్యా! డ్రెస్సింగ్ రూమ్‌లో పెట్టిన అమ్మగారి నగలపెట్టె చూశావా? చిన్న ఎర్రని పెట్టె.

రాజ : నాకు తెలవదు బాబయ్యా! కాని యిందాకల రంగన్న చేతిలో అలాటిపెట్టె చూసినట్టుందయ్యా. ఆమాట గట్టిగా చెప్పలేను. అనుమానముంది బాబయ్యా!

రఘు : రంగన్నా! ... అతనలాటి మనిషి కాదే. స్వయానా పోలీసురిపోర్టు యిస్తాను. (నిష్క్రమిస్తాడు)

(తెర వాలుతుంది)

(పన్నెండవ రంగం)

(రంగన్న ఇల్లు. రంగన్న, సీత [illegible] చెప్పుకుంటూ వుంటారు. పోలీసు యిన్స్పెక్టర్ ప్రవేశిస్తాడు కానిస్టేబిల్‌తో. రంగన్న ఆశ్చర్యంగా నిలబడతాడు. సీత భయంగా చూస్తుంటుంది)

ఇన్స్పెక్టర్ : రంగన్నా! నిన్ను అరెస్ట్ చేస్తున్నాను.

రం : ఎందుకండీ?

ఇన : రఘుపతిగారింట్లో నగలపెట్టె నీవు దొంగిలించినట్టు అనుమానంగా వుంది.

రం : [illegible] సార్. సోదా చేసుకోండి.

ఇన : ఫోర్ నాట్ ఫైవ్. సోదా ప్రారంభించవోయ్.

(కానిస్టేబిల్ లోనికి వెళ్తాడు.)

ఇన : నీకు పాతకేడి తిరపతితో పరిచయముందా?

రం : ఇంతకు మునుపుండేది. యిప్పుడు లేదు.

(కానిస్టేబిల్ ఎర్రపెట్టె పట్టుకొని వస్తాడు.)

కానిస్టేబిల్ : ఇది పెరట్లోని చెత్తకుప్పలో పడుంది సార్.

ఇన : (అందుకుంటూ) ఊహూ! (తెరిచి చూస్తాడు.)

[రంగన్న నిశ్చేష్టుడై చూస్తూ వుంటాడు]

ఇన : [పెట్టె చూస్తూ] ఇందులో ఒక్క ఉంగరమే వుంది. మిగతా నగలేమయ్యాయి?

రం : అసలు ఆపెట్టె నాయింట్లోకెలా వచ్చింది?

ఇన : [సీరియస్‌గా] ఎలావస్తుంది. దొంగిలించి తెస్తే...

రంగ : నేనా? నామీద కక్షకొద్దీ బహుశా తిర....

(నాలుక కొరుక్కొని ఆగిపోతాడు.)

ఇన : వూ. తిరపతి ... ఆగావేం నగల్లో భాగం పంచు

కాని అక్కడినిక్కడ మనిషి దోచుకుంటాడు. అంతేనా?

రం: సార్! మీరు లేనినేరం నామీద వేస్తున్నారు.

శివ: అనుమానం మీద నిన్ను అరెస్టు చేస్తున్నాను.

(తిరపతిని లాక్కొని వస్తాడు)

కా: ఆగండి, ఆగండి ఇన్స్పెక్టర్. మీరు రాముయ్యని దొంగని నగలు దొంగిలించాడు అనుకొంటున్నారు. ఆ నగలన్నీ తనగుడిసెలో దాచిపెట్టి, అన్నీ యిక్కడ పడేసాడు. ఇదంతా నాకళ్లారా చూశాను. తరువాత మీరు రాగానే తలదించుకొని వచ్చాను. అడగండి వీడినే. (తిరపతిని ముందుకు తోస్తాడు)

శివ: ఏం తిరపతి! చాలా తెలివికి చిక్కావు. కొత్త పద్ధతులు కనిపెడుతున్నావన్నమాట. ఓరే! కానిస్టేబుల్! తిరపతిని స్టేషన్‌కి తీసుకొని వెళ్ళు. నేను తిరపతి యిల్లు సోదాచేసి నగలు తీసుకొని వస్తాను. రంగన్నా! క్షమించాలి. పొరపాటయి పోయింది. (తిరపతిని తీసుకొని కానిస్టేబుల్, ఇన్స్పెక్టర్ నిష్క్రమిస్తారు.)

రం: నీకు చాలా ఋణపడి ఉన్నాను బాబూ! నను యీనాటికి దేవుడిలా వచ్చి కాపాడావు.

కా: బాబూ! దుష్టులకి దూరంగా ఉండాలి. తిరపతి సహవాసంగ్రహంగా యిలాంటి యిబ్బందులు వస్తాయి. తెలిసివచ్చిందా? నిన్ను ఆపదలో రక్షించడానికి యింతవరకు వచ్చాను. కాస్త తొందరపడితే నా తెలివి బయట కారాగారంలో మగ్గిపోయేది. రంగా! పరిస్థితులు మనిషిని మారుస్తాయి. మనిషి తాను తన ప్రవర్తనను మార్చుకొనే ముందు కాస్త ఆలోచించవలసి యుంటుంది. క్రోధం గుడ్డిది. కానిపోతే బుద్ధిని మనిషి అర్పించేది. అది గ్రహించి మసలుకో.

రం: ఇంకా చెప్పాలా తాతా! యీ అనుభవంతో బుద్ధి వచ్చింది బాబూ! కాని ...

సీ: (లోపలినుండి) వస్తున్నా ... (రెండుకప్పులతో ప్రవేశిస్తుంది)

రం: బాబూ! పోయం. చాలా కష్టపడ్డావు. కాస్త కాఫీ పుచ్చుకో.

(కాఫీ కప్పు అందిస్తూండగా తెర వాలుతుంది)

దుర్గా స్తవ పంచకము

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ

1. వాణీరూపధరే వరే. వరవిపంచీ నాదసమ్మోదితే
వాత్సల్యాంచిత వాక్సుధాలహరికా పుస్తాత్మక శ్రీకరే
వాల్లభ్యాదృత సృష్టికార్య విరచత్పద్మోద్భవే వాక్ప్రదే
వాగ్మిత్వాదిని సేవితే—కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥

2. పద్మే, పద్మసుపద్మనందిత మనస్థపద్మే. సుపద్మాశ్రయే.
పద్మాక్షీసతి పద్మసంభవముఖాస్తోకామర ప్రార్థితే
పద్మాభాంచిత దేహకాంతి విలసచ్ఛ్రీః పద్మనాభప్రియే
పద్మేశాభవ వేదితే—కనకదుర్గే శ్రీర్నమస్తేనమః॥

3. దుర్గే, దుర్గమశైలవాస రసికే, ధూమ్రాసురధ్వంసితే
దుర్దాంతాఘవినాశకే, దురధిగే, దుల్లభార్త సంరక్షకే
దుష్టోన్మత్త నిశాచరాక్షసవధా సంహారలీలాప్రియే
దుశ్శీలోద్యమభీకరే, కనకదుర్గే శ్రీర్నమస్తేనమః॥

4. ఇంద్రాణీ, అరవిందహాసమధురా విష్ణుప్రియా సాత్వికీ
గీర్వాణీ, మృదుభాషిణీ, నిగమసంస్తుత్యామలా రాజసీ
శర్వాణీ పరమేశయోగరత నిద్రాసుందరీ తామసీ
నిస్త్రైగుణ్యభవా, ఉమా, నిరుపమా, పాయాజ్జగద్రక్షకీ॥

5. యా, చంద్రీకృతసర్వలోకసుషమా, శైవార్ధకాయా సతీ
యా, యోగీశహృదున్ముఖీ, హరిహృదబ్జాలంక్రియా శ్రీసతీ
యా, సాహిత్యరసాకృతి, ర్ద్విధముఖాసీనా, శుచి, ర్వాకృతి
స్త్రైలోక్యాభరణా, త్రిమూర్తిలలితా, సాపాతు— దుర్గాంబికా॥

ఇంద్ర ధనస్సు!

కుమారి కవుల సీతారామలక్ష్మి

అల్లదిగో వచ్చింది
ఆకాశ మందున।
నిగనిగ కాంతితో
తగతగ మెరయుచు।

బాణములాగను
విలె చక్కగా వంగి।
రంగు రంగుల ధనస్సు
రమ్యంముగాయుండె।

ఇంధనస్సు కేగలదు
అందర్కంటె పేరు।
ఇంద్రధనస్సని దీన్ని
అందరూ అంటారు।

దీన్ని చూచిన అంత
దీన్ని హొగనుభిగూర్చి।
కవులంత దీనిపై
కవితలను వ్రాస్తారు।

తెరలుతెరలుగ నున్న
తెల్ల మబ్బుల నెన్నో।
తొందరగ తొందరగ
తప్పించుకొనివచ్చి।

అందరి చూపులకు
హాయిని గూర్చగ।
ఏడురంగుల ధనస్సు
అదిగో వెలసిందకట।

హాయమను గాలితో
హాయినావరణము।
ఏకధారగ కురిసి
ఏరులై ప్రవహించు।

అన్నిటిని అరికట్టి
ఆనందము పొంగ।
ఆకాశమున ధనస్సు
అవతరించింది।

ఆకాశమున ధనస్సు
అట్టె కనబడగానే।
వర్షంబు పడదని
పంతగా చెబుతారు।

కుర్ర్వతో దక్షులు
ఏమేమో అంటారు।
పిల్లలందరు దాన్ని
పరికించి చూస్తారు।

ఎన్నో రంగులు కలిగి
వన్నె కెక్కిన ధనస్సు।
చూచువారలకెంతో
చోద్యంబు చేకూర్చు।

అద్దుగా మింటిపై
అట్టె నిలచిపోయి।
ముత్యాల పేరులా
మెరసిపోతూంది॥

సత్యకవి

వైద్య విద్వత్పండిత

కం॥ అమితమ్ముఁ గోమలమును న
వ్యయము గంభీరమ్ము లలితము వస్త్వాశ్రయధా
నములను తేజనముల న
క్రమగతి వెలువడు నీవు కవితలయందే !

కం॥ యాన్త్రిక యుగమును, నీ
మాపులకోపులను నేటి-మారిన జగతి
వ్యాపార నాగరికత
వ్యాప్తిని నేర్పుమెయి నెంత-వారలు మురిసీ !

కం॥ స్వార్థమె యిక పరమని లోకము
గతి నీవై యుద్ధరింప-గలవు. రహస్య
స్థితివెలయ మఱియు సృత్యా
దృతి నీవే సత్యపథము-తిస్థిరత గనున్

కం॥ రవితేజో మండలమటు,
కవివృషభా ! నీ శరీర-కాంతి వల కులం
దవితర్కగతి భాసించును.
కవి "సత్యద్రష్ట" యనిఖ-గాన పొగడుటచేన్ !

గీ॥ పరిమితంబులేని నీ ప్రజ్ఞ-పరిసరముల
గాక ! నలువలకులు గూడఁ గ్రమ్ముకొనియె,
సయ్యదో లోకములనైన నధిగమించి
పోవు నీ బుద్ధిబలము ప్రపూర్ణమగుట !

కం॥ ఏకప్రీతిమూలము నీ
నిరంతరాలోకమంత స్థిరసంబంధ,
ద్యోతతసాధ బుట్టునుకొనున్
మాతరమా తత్త్వయోగ-మార్గంబరయన్

కం॥ వేదాంత విమర్శక
వాదము లేనేని నిన్ను ఖండించునె ! న
వ్యావృతి ద్వన్ద్వతనిర్ణయ
వాదము మార్గముగ నుకవి ! గాయగు చెనలన్

కం॥ ఋతమును నరధమునటు సం
గతమగు సగ్వంబువోలె, గతిభేదములన్
స్థితమతి జగతికి సత్య
స్థితిఁ గలుపుదు హర్ద్భావ సిద్ధాంతకవీ !

కం॥ పోతనలె సృష్టియజ్ఞము-
ఖ్యాతముగను పూతముగను గ్రమగతి నడువ
నీతిరాదులకు వనమా?
బ్రాంతిగ నిర్మాత నీధరన్ నీవె ! కవీ !

కం॥ సౌందర్య దేవతయె, నీ
కుం దాసియొ? లేక యామెకుం దాసుఁడవో?
సందర్భ మెఱుఁగ నీ విల
సౌందర్యపు భిక్షయిడుట సందియమె కవీ !

ప్రపంచ

శ్రీ నాయని నాగనార్య.

గీ॥ అదిర! మదుకోశమే, ప్రీతి వదియు లేక
అమృతమే కాలవాలి? ఆలవిగాక
తవిసనర తప్పఁద్రావి బ్రతుకు సుకవి!
తత్త్వతత్త్వవిముక్త మదురసు దానవమ్ము!

కం॥ సుధసుంతయును జగమే,
పృథులమ్మృదులమధురి మధుర, మృద్వీకరస
ప్రథితప్రవంతి తత్త్వరస
మతితంబున జాలవాలి మలిమలి సుకవీ!

కం॥ సమదర్శివగుట నీలో
కమునే సందర్భమందు! గాని, విభిన్న
భ్రమఁ బాడవు పోనాడవు
భ్రమఁగాని తవఁగూడ వెంత భద్రుఁడవు కవీ!

గీ: తుముల సమరముల వర్ణింపు సమయమందు
భావనాస్ఫోరకమున ధీతత్త్వవిషయ
మాకళింపఁగ యోచింపు వట్టివట్టి
గూఢ, సత్యంపు కాంతిని వీడవార!

గీ॥ పురమి, యొదుదొడుకులకు లోఁబడినగాని
నీవు లోతికినలాదక నిస్తరంగ
వారిధి విధాన శాంతగంభీరమూర్తి
వయి, సదుపదేశమిత్తు వవ్యాహతముగ.

గీ॥ కాలమను కాలమను హోరరవమొనర్చు
కాలిన నియతిమత మెట్టుండువని తలపోసి
నింపి పిలిచెద ధూర్త నానికమ్మువును
బార! నీవల్లటదివి కాంతనఁగ నెంత!

కం॥ ప్రకృతి రహస్యము తెలియఁగ
సుకృతమని నీ వగుల శాస్త్రశోధనలిపుడి
వికృతిపడగాకులే, నీ
కేల సాధింపవందు? నీవమె! తలపోయన్!

కం॥ ఏ రాజరికమైనను
నీ రాజ్యక్ష్మిని విచిత్రిత చరితం
ధారయర, బయలు వెలయునె?
సారాసార ప్రచారచారువిచార!

కం॥ కలమెత్తి వ్రాయఁబూనినఁ
దలఁపులు గంగాప్రవాహధాటినమున్నై
నిలువెత్తు పొంగి రసికా
వళి భావోర్మికల దాఁపు దైకొనియుఁన్!

కం॥ రాజ్యమ్ము లెన్నియౌ? తుదిఁ
బూజ్యాహుతిఁ బొందెఁ గాలపురుషకృశాగ్నిన్
ఆజ్యమటు, తత్త్వకృతులుఁగనఁ
ద్యాజ్యవిభాజ్యములె? యెట్టియదనున సుకవీ!

(సశేషము)

ప్రణాళిక ద్వారా మనకు కలిగే ప్రయోజనాలు

ప్రతి ఒక్కరికీ సరిపడినంత ఆహారం



ఆహార ధాన్యాల ఉత్పత్తిని 7 కోట్ల 60 లక్షల టన్నుల నుంచి 10 కోట్ల టన్నులకు పెంపొందించడం తృతీయ ప్రణాళిక లక్ష్యం. ఇందువల్ల సగటున ప్రతి ఒక్కరూ రోజూ భుజించే ఆహారం పరిమాణం 16 ఔన్సులనుంచి 17.5 ఔన్సులకు పెరగగలదు.

ప్రణాళిక విజయానికి తోడ్పడండి తద్వారా

మూడవ పంచవర్ష ప్రణాళిక | **ప్రతి ఒక్కరికీ ఆనందదాయకమైన జీవితం**

DA-61/746

గతంలో ఒక జ్ఞాపకం

శ్రీ ఈమని నరసింహమూర్తి

గతాన్ని జ్ఞాపకం చేసేది మనస్సు. మనస్సు దొంతరలో గతాన్ని దాచేస్తుంది. జ్ఞాపకం అంటూ ఉంటే గతం ఉంది. కాలమహిమ గతాన్ని బయల్పరచనియ్యదు. వదిలే గత ప్రవాహం యీకాలాన్ని మరచేలా చేస్తుంది. గతంలో జరిగిన సంఘటన ప్రభావం హెచ్చయితే ప్రస్తుతాన్ని మరచి గతానికి చింతిస్తాం. అటువంటిదే యీ గతంలో జ్ఞాపకం.

ఒకసారి మా మిత్రుడు సుమంతరావింటికి వెళ్లా. అతను ఢిల్లీ తాలూకాఫీసులో ఉద్యోగం చేస్తున్నాడు. కాలానికనుగుణంగా జీవితం గడుపుతున్నాడు. లోకం కొందరి మనుష్యుల్ని చూస్తే సహించదు. అటువంటి అనవసరంగా అటువంటి ఎదురుగా ఉంటున్న అమ్మాయి నిర్మలను తీసిపోని అఘాయిత్యాలు చేశారు. అతను నాకదంతా చెప్పాడు. సొమ్ములూరిగా వ్యవహరిస్తూ(?). కాల ప్రవాహం ఏటన్నిటన్నీ విభజిస్తే. అది కొందర్ని నానావిధాల కష్టపెట్టి భయచకితుల్ని చేస్తుంది.

ఆరోజు నిండుపూర్ణిమ ... చల్లని వెన్నెల. ... ఎంత బాధయినా లెక్కచేయని యిట్టే మైమరపించే వెన్నెల ప్రభావం, నాలో ఒకబాధని రేపింది. కొద్దిరాత్రిగడచింది. ఉమారాణి కాబోలు చల్లని గాలిలో పిలిచినట్లయింది. 'ప్రభూ .... నేనే .... మీ ఉమారాణిని .... యిలా రారా' .... కల్మషం లేని మనస్సు పరవళ్లు తొక్కింది. సముద్రపుటలలుగా భావ పరంపరగా సాగింది .... ప్రభూ అని పిలిచేది .... నా ఉమారాణి ఒక్కర్తే .... నిద్రలో కలా ? .... లేక నిజమా అనిపించింది. ... శరీరం పటుత్వం తప్పింది. గాలితల్లిగా మెల్లగా నన్ను డాబాపైకి తీసుకెళ్ళింది. కొంచెం దూరంగా మేడపై, ఆ .... నా ఉమారాణి ఆనందానికి అవధులు లేవు ... గట్టిగా అరవబోయా, కాని గొంతుక పెగలలేదు .... క్షణంలో ప్రక్కనే ... గలగల శబ్దం. మైమరచా .... " ప్రభూ మీ దానినే ....నన్నిలా వింతగా చూస్తారేం .... మీ ఉమారాణిని ప్రభూ, ... రారాణి అనచే మిమ్ములను చేరుకున్నా. మరి మిమ్మలను వీడి పోనులెండి. యింక మామయ్య ... అత్తయ్యల. ... బాధలేదుగా. ... ఎప్పుడూ మీదానినే .... మన జీవితమే హాయి .... నన్ను వీడిపోరుగా. .... ఏదోగోముగా నన్ను లాలించింది .... పట్టుకొని ముద్దాడింది. .... నాశరీరాన్ని తన వేడుక కొరకై వినియోగించుకో పోయింది .... పాపం. అమాయకురాలు నాలో నేనను కొన్నా ... తనకు స్వాధీనం కాలేదు కాబోలు ఏమో అని పించింది.....ఏమేమో అంది.....దూరంగా నడిచింది... అంతే ... [illegible]. ఉదయాన్నే గాబరాగా సుమంతరావు డాబాపైకి వచ్చి ... రాము .... రాము... అని తట్టిలేపాడు.

అతనేమో అనుకొన్నాడు కాబోలు. "యింతకీ మీ వాళ్ళంతా ఆ ఉమారాణమ్మాయి గురించేగా. అనవసరంగా ఉపవాసం చేస్తున్నారు, అమ్మనాన్నా, నేను .... నిర్మల" చెప్పాడు. మళ్లీ మనస్సు పెడదారులు పట్టించేసి. యింతకీ నా కెక్కడెక్కడైనా యింకా అనిపించింది. అంతా పట్టుదలను అనుకున్నా. నిన్నటి జ్ఞాపకాలు పెకిలించుకొని కాలకృత్యాలు పూర్తిచేసుకొని కాఫీ ఫలహారం, కాఫీ ముగించుకొని తిరిగి యథా ప్రకారం ... యీనాటి ప్రవేశంతో... మళ్లీ నాలోనే దృష్టిపోయింది. కోరికలు అంతులేనివి. మనస్సువాటికి దారిచూపేది. ప్రేమంటే - రెండక్షరాల మాటకాదు .... పదిలాలాల పాట. అంతా ప్రేమంటే మంటారు ... కాని అదంతా బాహ్య ప్రేమే.... కాని నా ఉమారాణి విషయంలో అలాకాదు .... ప్రేమంటే ననేవాడిని .... ఏమేమోచెప్పే వాడిని ... ప్రేమంటే యిలాగే కాబోలనుకొనేది. .... ప్రభూ ....నాకు ప్రేమంటే అర్థంకాలేదండి. ..." సుకుమారహృదయాలకి ప్రేమ అర్థంకాదురాణి " అనేవాడిని. గత స్మృతుల విహారంలో ఆ రీలగా గోచరించేది. యింతకీ అది ఏమైనట్లు? ఆనాటి సాయంకాలం, కాలువ ఒడ్డు .... కలయికతో సరి.... ఉమారాణి నా జీవితంలో చిచ్చురేపి వెళ్లిపోయింది, ... తరువాత నా జీవితమొక మోడువోయిన వసంతంలా తయారయింది. ఆశాజీవుల జీవితాన్ని విధి వెలకనగా చూస్తుంది కాబోలు. గతాన్ని దృష్టికి తెచ్చింది. క్షణంలో మాయంచేసింది. గతంలోని మమత అట్టే పెద్దప్రశ్నయింది. నగంలో విరిగిపోయింది. మళ్లీ మహావృక్షరూపం దాల్చింది. .... ఒక్కరాత్రిలో. .... కాని .... ప్రేమైకజీవులను మాత్రం కాలానికేరాదు .... ప్రతివిషయానికి చికాకనిపిస్తుంది కాబోలు.... చివరకు,.. చక్కని వెన్నెల వెలుగునీను రాకేందుడు .... అందరి హాయిచూసి ఓర్వలేనితనంచే .... వారిజీవితాలను, యిట్టే దగ్గరచేసి .... అట్టేమాయంచేస్తాడు ... అందుకేకాబోలు అందరూ అతనికాపాదించిన మచ్చ శాశ్వతమయింది.

హనుమంతరావు ప్రోద్బలంచే నాగతజీవిత చరిత్ర వినిపించాలని మొదలెట్టా.... "అవి నేను బి.ఎ. చదివే రోజులు. ఉమాశశి చిన్నతనంలోనే అనాధఅయింది. మామయ్యగారింట్లో పెరిగి పెద్దదయింది. నేను వారింటి కెదురుగా డాబాలో ఉండేవాడిని. కాలేజికిపోయిన సమయం తప్ప మిగతాకాలంలో.... ఆమె ఏదో పనికల్పించుకొని.... వాళ్ళ మేడపైకివచ్చేది. రోజూ నన్ను చూచేది, చూపోగానవ్వేసేది. అందని ప్రాణిపండ్లకాసించట మెందుకని నేనా తలంపే పెట్టుకోలేదు. ఒకరోజు నాపుట్టినరోజు... అది నాఅదృష్టపుదినం అనిచెప్పాలి. .... మిత్రులంతా ఏవేవో కానుకలు తెచ్చియిచ్చారు... అంతా ప్రహ్లాదకరమైన పండుగవేళాయె.... పాటలు... పాటలు.... డాన్సులు.... అన్నీ అయినవి ... వారందరివద్దా శలవు తీసికొని.... డాబాపై గాలిలో తిరుగుతున్నా.... రాత్రెట్లా వచ్చిందిలేదు.... దూరంనుండి శశి, గాజుల గలగలంతో పలకరించింది. ఉత్తరంతీసి చదివా.

"....ప్రభూ! నేనొక విధిభాగ్యురాలిని. అన్యాయంగా అమ్మా, నాన్నా, నన్నొక అనాధనుచేసి మామయ్య కప్పగించారు. మామయ్య ఉదారస్వభావుడేకాని.... అత్తయ్య అధికారం.... నన్నీవిధంగా బంధించింది, నాకిప్పటివరకు విముక్తిలేదు.... రేపేఆశుభదినం.... మీరనుగ్రహిస్తే ... అత్తయ్య ఊరువెళ్తోంది, మామయ్య ఆఫీసునుంచి రాత్రి 8 గంటలవరకురారు.... నాజీవితచరిత్ర విన్నవించుకుందా మంటే ఎవరూలేరు.... మీమీద ఎన్నాళ్ళనుంచో ఆశలు పెంచుకొని కాచుకొన్నా.... మామయ్యగారి అబ్బాయి ద్వారా .... మీపుట్టినరోజని తెలుసుకున్నా .... కాని నిస్సహాయురాలిని ... క్షమించాలి.... నాహృదయాన్నే మీకు కానుకగా అర్పిస్తున్నా .... దయతోస్వీకరించండి.... రేపు 10.30 గంటలుదాటిన తర్వాత మాయింటికి రాగోరుతున్నా.... మరేం, కంగారు పడకండి. తప్పక యీదీనురాలి ఆశయం నెరవేరుస్తారనిఆశిస్తా. "ఇట్లు శశి""

ఆమె ఉత్తరం ... ఏదోఅన్నట్టుగా.... కాదనగల శక్తిలేక .... ఆమెనుచేరుకున్నా ... ఆమెచరిత్రంతా విన్నవించింది. ఏవిధంగానైనా వివాహం చేసుకొమ్మంది. వాళ్ళమామయ్యతో చెపితే కాదనడంది. కాని లోకం... బాధభరించటం కష్టంగా... చివరికి ఒకనిర్ణయానికివచ్చిన దానికిమల్లే.... సరే మీయిష్టంఅంది. "శశీ నేనీవిధంగా, ప్రవర్తిస్తానని బాధపడకు, వీలైనంతగా ప్రయత్నిస్తా.... కాని భగవంతునిదయ ఏవిధంగానుందో ఎవరికి తెలుసు... రోజూ అత్తయ్యవచ్చేంతవరకు యీడాబి చివరకాలునలేదూ... అక్కడకు నాయింత్రరావిస్తా... నీవువస్తూఉంటే నాజీవితచరిత్రంతా వింపునుగాని... అటుపైని నీయిష్టం." అంటుకామె అంగీకరించింది. నెలరోజులావిధంగా గడచింది. యింతలో అత్తయ్యవేస్తుంద నామెముందుగా తెలుసుకోలేనాదేదు. ఒకనాడు అత్తయ్య అనుమానంగా రావటంతో మాకలయిక ఆగిపోయింది. అది నాజీవితానికి చివ్వరిపవరోజు. ఆనెలరోజుల్లో మా హృదయాల్లో ఎంతో ఆప్యాయత నాటుకొంది. ఉమాశశి నాహృదయానికొక ప్రేమజ్యోతి.... జీవితావిరోద వెలుగు దాట చూపిస్తుందనుకొన్నా... కాని కొద్దిరోజుల్లోనే వాళ్ళమామయ్యకు ట్రాన్సుఫరగుటచే వెళ్ళిపోయింది. రోజూమేడపై పిలుస్తున్నట్లనిపించేది... 'ప్రభూ' అన్నమాట గాలిలో రంగరించి... శ్రవణానంద కరంగా వినిపించేది, నాశశి నాకన్యాయం తలపెట్టదనుకున్నా... చివరికి ఉత్తరంకూడా వ్రాయలేదు.... జీవితం సుఖసుం దాల కిరణమయింది,,, ప్రేమకాసారం మథించేసి ఓడిపోయిన గులకరాయి .. తనప్రేమకానుకగా హృదయాన్ని నాకర్పించింది ... శశి ... అదేజ్ఞాపకం ఉంచుకోమంది... మరినాశశి కలలో కాంతిగాగోచరిస్తుంది .... శశిలని గాలిలోపిలిస్తేచాలు... ప్రభూ .... అనిపిలిపించింది నటయ్యేది .... ప్రేమంటే నాకర్థంకాలేదంది యిందుకే కాబోలు ...మరి తన హృదయాన్ని నాకర్పించింది ... నన్ను పెళ్ళిచేసుకోమంది .... ఎందుకోననిపించేది .... మిత్రుడు నాద్వంతా విచిత్రప్రేమఅన్నాడు. జీవితంలో కష్టసుఖాలనిష్పత్తి ఒకేవిధంగా ఉండదన్నారు .... అనుభవజ్ఞానులకిగాని గతం అంటూ ఉండదని .... ఆగతం ప్రభావమయినదయితేనేగాని .... జ్ఞాపకం ఉండదని .... అందుకే నాగతంలో జ్ఞాపకంవిలువైనదనిన్నిచెప్పా .... అతనికింకా అర్థంకానట్లు 'ఉహూ' అనినిట్టూర్చాడు.

మహిళాసభ సభ్యురాండ్రకు : ఆంధ్రమహిళలకు :

మన సభ రజతోత్సవం మే నెలలో జరుగుతుందని మీకు యిదివరకే తెలియ పరిచాము. తగు ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుతున్నాయి. మే 26-వ తారీఖున శ్రీ కమలాదేవి చటోపాధ్యాయగారిచే ఎగ్జిబిషన్ ప్రారంభింపబడుతుంది. ఈ ఎగ్జిబిషన్‌లో స్త్రీల చేతిపనులు ప్రదర్శింపబడతాయి. హేండీక్రాఫ్ట్సు బోర్డు వారు హైదరాబాదు, బొంబాయి, కలకత్తా, మున్నగు కేంద్రాలలో నిర్వహిస్తున్న 'హస్తకళ' శిక్షణాలయాలు మన ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయి. అంతేకాదు. తెలుగు, అరవం, హిందీ, పంజాబీ మున్నగు భాషలలో స్త్రీలు రచించిన గ్రంథాలనుగూడా ప్రదర్శిస్తున్నాం. మర్నాడు, అంటే 27-వ తేదీన రాధాకృష్ణన్‌గారు మన సభ రజతోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఈ సభలోనే భారతదేశమంతటా స్త్రీలోకానికి అపారమైన సేవచేసిన మహిళామణులకు సన్మానం జరుగుతుంది. ముత్తులక్ష్మీరెడ్డి, అమృతకౌరు ధన్వంతరి రామారావు మొదలగు సోదరీమణులు సభకు వేంచేస్తారు. కొత్తగా నిర్మిస్తున్న మహిళాసభ జూబిలీహాల్‌నుగూడా యీ దినమే ఆవిష్కరిస్తారు. మర్నాడు కవయిత్రుల సమ్మేళనం, తెలుగు, తమిళ రాష్ట్రాలనుండి రచయిత్రులను ఆహ్వానిస్తున్నాము. మూడవనాడు డాక్టరు సుబ్బరాయన్‌గారి అధ్యక్షతను సభ జరుగుతుంది. మన సభ నిర్మించబోతున్న 'యింటర్నేషనల్ విమెన్సు హాస్టలు'కు శంకుస్థాపనగూడా యీ సందర్భంలోనే జరుగుతుంది. యీ మూడు రోజులూ వెరైటీ ఎంటర్టెయిన్‌మెంటులుగూడా ఏర్పాటు చేస్తున్నాం. పై ప్రాంతాలనుంచి వచ్చే సభ్యురాండ్రందరకూ మన సభలోనూ, సభ హాస్టల్సులోనూ బస, భోజనం ఏర్పాట్లుచేస్తున్నాం. సభ ఆతిథ్యాన్ని తప్పక అంగీకరించాలి.

వ్యవధి వుండగానే తెలియబరుస్తున్నాం. మే 27-కి మద్రాసు రావడానికి ఏర్పాట్లు చేసుకోండి. మగవారికి, పిల్లలకీ సెలవులుగూడాను. తప్పక వస్తారు కాదూ!

ఆంధ్రమహిళాసభ
మహిళాపురి,
మద్రాసు.

ఇట్లు,
మీ కార్యదర్శినులు

ఆంధ్ర మహిళా సభ

మైలాపూర్ – మద్రాసు

మహిళా విద్యాలయము	: హిందీ, కాశీవిశ్వవిద్యాలయపుఅడ్మిషన్, ఆంధ్రా మెట్రిక్, ఇ. ఎస్. ఎల్. సి., పరీక్షలకు శిక్షణ.
పారిశ్రామిక విద్యాలయము	: కుట్టు, ఎంబ్రాయిడరీ, ఊలు అల్లికలు, నూలు వడకుట, చేనేత, అచ్చుకూర్పు, ముద్రణ, బైండింగ్ ఇత్యాది పరిశ్రమలలో గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ, బీద విద్యార్థినులకు ఉచితము.
మహిళా మందిరము	: విద్యార్థినులకు వసతి గృహము.
ఆంధ్ర మహిళ	: స్త్రీలలో విద్యా వ్యాప్తికై స్త్రీలచే నడుపబడుచున్న సచిత్ర మాస పత్రిక
నర్సింగ్ హోమ్	: స్త్రీ శిశు సంరక్షణశాల, ప్రసూతిశాల, ఉచిత వైద్యశాల, కుటుంబ నియంత్రణశాఖ, దంత వైద్యశాల—అదు యూలలో నిర్మించబడినవి. భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి విధానాన్ని అనుసరించి, సంక్షిప్త నర్స్ ఎయిడ్—మంత్రసాని పనులలో శిక్షణ యివ్వబడు చున్నది. ఫిజియో థెరపి ద్వారా చికిత్స కూడ యివ్వబడుచున్నది.
ఆర్థోపెడిక్ సెంటర్	: వికలాంగులగు బాలబాలికలకు సంరక్షణ, విద్య యిచ్చే సంక్షేమ కేంద్రము.
ముద్రణాలయము	: విద్యార్థినులకు అచ్చుకూర్పు, బైండింగ్, ప్రూఫ్ రీడింగు, మొదలైన వృత్తులలో శిక్షణ … పత్రికలు … చేయబడును.
నాగేశ్వరి శిశువిహార్	: పిల్లల విద్యాభివృద్ధికై కేంద్రము … పనిచేయుచున్నది.
వనితా బాలవిహార్	: స్త్రీలకు, పిల్లలకు, పార్కు, ఆటస్థలం

ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు

హైదరాబాదు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు: (1) రీజనల్ పాలిటెక్నిక్, (2) సంక్షిప్త విద్యాప్రణాళిక, (3) చేనేత శిక్షణ– ఉత్పత్తికేంద్రము, (4) పౌర సంక్షేమ కార్యక్రమ పథకము, (5) వసతిగృహము.

Printed at Andhra Mahila Press, 7/A Rosary Church Road, Published and Owned by
… Mahila Sabha